# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

గురువారం ఫిబ్రవరి 8 2024 పేజీలు : 8


## తెలుగుగంగ జలాలకు మోక్షం!

- సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి ప్రాంతాలకు సాగునీరు
- అధికారులకు ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు
- ఫలించిన నేదురుమల్లి, కిలివేటి, మేరిగ కృషి
- ఆయా నియోజకవర్గాల ప్రజలు, రైతులు హర్షం

2



# ప్రజలే నా బలం..బలగం

- ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించండి..
- గూడూరు నియొరజకవర్గని మరింత అభివృద్ధి చేస్తా
- పేటేటి కుటుంబంతో అనుబంధం మరువలేనిది..
- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్..

రాబోయే ఎన్నికలు రాష్ట్ర భవితకు ఎంతో కీలకం, యువత పవర్ ఏంటో యువఓటర్లు మొదటి సారి జగన్ కి చూపించాలని.రాష్ట్రంలోని యువతకు తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు.





## ప్రజలే నా ఆస్తి

2



## బడ్జెట్ కేటాయింపుపై గళమెత్తిన తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్‌పై తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ప్రసంగించారు. ఏపీ విభజన సమస్యలతో పాటు ఇతరత్రా అనేక అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. పార్లమెంట్‌లో ఎంపీ ప్రసంగం ఇలా..రాష్ట్రపతి ఉద్ఘాటించిన 'వికసిత్ భారత్' ప్రభుత్వ విజన్‌ని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్ ప్రభుత్వం గత 56 నెలలుగా విజయవంతంగా పని చేస్తోందన్నారు. పార్టీ పేరులోనే స్పష్టంగా అర్థమయ్యేలా యువజన శ్రామిక రైతు పార్టీ అని ఉందని మీకు తెలియజేస్తున్నానని, యువత, మహిళలు, రైతులు , పేదల సంక్షేమం , అభివృద్ధిని అందించే సిద్ధాంతాలపై మా పార్టీ అవతరించిందన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ 'వికసిత్ భారత్' కార్యక్రమానికి ఆధారమని, 2022లో భారతదేశం వ్యవసాయ సవాళ్లను ఎదుర్కొందన్నారు. 2023లో పరిస్థితి మరింత దిగజారిందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మిరప, పత్తి పంటలను ప్రభావితం చేసే కరువు పరిస్థితులను ఎదుర్కొంటోందని, వాతావరణ మార్పుల కారణంగా 2030 నాటికి భారతదేశ ఆహార ఉత్పత్తిలో 16% క్షీణత, 23% ఆకలికి గురయ్యే ప్రమాదం ఉందని అంతర్జాతీయ ఆహార విధాన పరిశోధన సంస్థ అంచనా వేసిందన్నారు. వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్‌పై ఆర్థిక మంత్రి చర్చించారని, వ్యవసాయ రంగంలో విలువ జోడింపు, రైతుల ఆదాయాన్ని పెంచడానికి తీవ్ర ప్రయత్నాలను నొక్కి చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఈ పథకానికి రాబోయే సంవత్సరం కేటాయింపు కేవలం రూ. 729 కోట్లు, గత ఏడాది బడ్జెట్ అంచనాల కంటే 21% తగ్గుదల. ఈ కీలక పథకానికి కేటాయించిన ఆర్థిక సహాయాన్ని పెంచడాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఎరువుల శాఖ వాస్తవ కేటాయింపు రూ. 2,51,369.18 కోట్లు అయితే మధ్యంతర బడ్జెట్ రూ. 1,64,150.81 కోట్లు మాత్రమే కేటాయించిందనతనారు. దేశవ్యాప్తంగా ఎరువుల కేటాయింపు తగ్గినప్పటికీ, తుఫాను కారణంగా నష్టపోయిన తీర ప్రాంతాలకు

.....మిగతా 4లో

ప్రజాప్రశ్న గురువారం 8 ఫిబ్రవరి 2024

## తెలుగుగంగ జలాలకు మోక్షం..!!!

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** బితాడేపల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా బుధవారం వెంకటగిరి, నియోజకవర్గ, సూళ్లూరుపేట, గూడూరు సమన్వయకర్తలు కిలివేటి సంజీవయ్య నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, మేరిగ మురళీధర్ కలిశారు. నియోజకవర్గ ప్రజల త్రాగునీటి మరియు రైతుల వ్యవసాయ అవసరాల మేరకు 1 టీఎంసీ తెలుగుగంగ నీటిని విడుదల చేయవలసిందిగా కోరారు. దీనిపై స్పందించిన జగన్ మోహన్ రెడ్డి నీటిని విడుదల చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. నీటిని విడుదల చేయుటకు అంగీకరించిన సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, మేరీగ. మురళీధర్, కిలివేటి సంజీవయ్య కృతజ్ఞతలు తెలియజేశారు దీంతో వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## వి ఎస్ యూ విద్యార్థులకు అభినందనలు వైస్ ఛాన్సలర్



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ విద్యార్థులు విశాఖ శాఖ పట్టణంలోజరిగే “ఆడుదాం ఆంధ్ర” రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి యం సుందరవల్లి వారికి ట్రాక్ సూట్లను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఉపకులపతి మాట్లాడుతూ విక్రమ సింహపురి విశ్వ విద్యాలయ విద్యార్థులు ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో పాల్గొని, గ్రామ స్థాయి,మండల స్థాయి,జిల్లా స్థాయి లో తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీకి ఏంపికైనందుకు ముందు గా వారికి హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఇలా మన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి వెళ్ళడం, మన విశ్వవిద్యాలయ కీర్తిని ఇనుమడింప చేస్తుంది అనడం లో ఏమాత్రం సందేహం లేదు, అంటూ విద్యార్థుల భవిష్యత్తు ఆరోగ్యం, ఆనందం నిండి సాగాలి అంటే మానసిక శ్రమ తో పాటు, దైహిక శ్రమ అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. ప్రభుత్వం వారు గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుల్లో దాగిన క్రీడా ప్రతిభని వెలికి తీసి, రాష్ట్రానికి, తద్వారా దేశాని కి ప్రతిభ ఉన్న క్రీడాకారులను అందించేందుకు ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. అటువంటి సద్వకాశాన్ని అందిపుచ్చుకుని ,మన విద్యార్థులు తమ ప్రతిభని నిరూపించుకుని, విశాఖ లో జరిగే పోటీలకు బయలుదేరి వెళ్తున్న సందర్భం గా,వారికి విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం లోని ప్రతి ఒక్కరి తరఫునా హృదయ పూర్వక శుభాకాంక్షలు అందిస్తూ విజయం సాధించి మన విశ్వ విద్యాలయం చదువులతో పాటు, అన్ని రంగాలలో విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చి, వారి ఆశయాలకు అండగా ఎల్లవేళలా ఉంటుందనే మంచి సందేశాన్ని వ్యాప్తి చేయాలని కోరారు, పోటిలలో పాల్గొనేందుకు వెళుతున్న విద్యార్థులు వి.ప్రవీణ్, కె.విష్ణు గణేష్, పి.సుబ్రహ్మణ్యం, యన్. నరసింహులు, డి.లతీష్ కుమార్, ఎం.రవికుమార్, లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పాలొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు మన విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎంపిక అవడం మనకే కాక వారి తల్లిదండ్రులకు కూడా ఎంతో గర్వకారణం అని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇంకా ఎంతో మంది విద్యార్థులు చదువుల్లోనే కాక క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి విశ్వవిద్యాలయకి మంచి పేరు తెచ్చి, వారి భవిష్యత్తుకు చక్కటి బాట వేసుకోవాలి పిలుపునిచ్చారు విద్యార్థులకు తమ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.విజయ నంద్ కుమార్ బాబు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ కే.సునీత, వై.రవీంద్రమ్మ , డాక్టర్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలే నా బలం..బలగం

**రాము -గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మీరే నా బలం బలగం అని నియోజకవర్గ ప్రజలే నా ఆస్తి అని ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించండి గూడూరు నియోరజకవర్గని మరింత అభివృద్ధి చేస్తా అని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రజలకు తెలియజేశారు. బుధవారం గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి .ఎన్నారై పేటేటి సుజనేష్ సారథ్యంలో, సారంగం సుధీర్, పామూరి దుర్గారావు ఆధ్వర్యంలో పేటేటి బ్రదర్స్ శ్రీనివాసులు, ప్రకాష్ నాయుడు నాయకత్వంలో గూడూరు పట్టణం, గ్రామీణ ప్రాంతాల నుండి వందలాదిమంది యువకులు, మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ యమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ.. పేటేటి కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసారు. గతంలో పేటేటి సత్యం నాయుడు బ్రతికి ఉండేటప్పుడు తాము ఎక్కువగా వారి ఇంటివద్దనే ఉంటూ రాజకీయాలగురించి చర్చించేవారమన్నారు. ఆయన మరణానంతరం ఆ కుటుంబ సభ్యులకు తమకు మధ్య కొంత దూరం ఏర్పడినప్పటికీ పేటేటి కుటుంబం ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకే మద్దతు పలుకుతుందన్నారు. వేరే దేశంలో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీమీద, తన నాయకత్వంమీద నమ్మకంతో వందలాదిమంది యువత, మహిళలను పార్టీలో చేరేలా ప్రోత్సాహించిన పేటేటి సుజనేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా పార్టీలో చేరేవారిని సమీకరించి, నాయకత్వం వహించిన పేటేటి బ్రదర్స్ శ్రీనివాసులు, ప్రకాష్ నాయుడిని శాలువా కప్పి సత్కరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువతకు, నిరుద్యోగులకు ఎంత మేలు జరుగుతుందో వివరించారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమిలో భాగంగా గూడూరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువత, మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, బిల్లు చెంచురామయ్య, నరశింహులు, వాటంబేటి శివకుమార్, ఇస్రాయేల్, రవీంద్రరెడ్డి, ఔరంగ్ భాషా, మహిళా నాయకులు గుండాల లీలావతి, మట్టం శ్రావణీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో 175 నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తాం



- ప్రధాన పార్టీ అభ్యర్థులను ఓడించడమే ప్రధాన లక్ష్యం
- జై భీమ్ భారత్ పార్టీ అధినేత

**జడ శ్రవణ్ కుమార్**

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ప్రస్తుత రాజకీయ పరిణామాల దృష్ట్యా ప్రజలు నూతన పరిపాలన కోరుకుంటున్నారని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలోనూ, 25 పార్లమెంట్ ప్రాదేశిక కేంద్రాలలో జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థులు రానున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతున్నామని జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక అభిరామ్ హోటల్లో నెల్లూరు జిల్లా జై భీమ్ రావు భారత్ పార్టీ నియోజకవర్గ ప్రతినిధులతో బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలించానని చెబుతున్న చంద్రబాబు నాయుడు, గత 5 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇద్దరు కూడా ప్రజా సంక్షేమ పరిపాలన అందించలేదని ధ్వజమెత్తారు. తగదునమ్మ అంటూ రాజ్యాధికారకాంక్షతో అటు టిడిపి ఇటు వైకాపా తమదైన శైలిలో పావులు కదుపుతున్నారని అన్నారు. ఎవరైనా ఎస్సీలుగా పుట్టాలనుకుంటారా అని ప్రశ్నించిన చంద్రబాబు, నేడు ఎస్సీ ఎస్టీల అంతమే పంతంగా పరిపాలిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి లను రాజకీయ సన్యాసం పట్టించేదిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు నూతన పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గెలుపు ఓటములు ఒక్క ఓటుతోనే నిర్ణయించే అవకాశం ఉందని పలు సందర్భాలలో మనకు స్పష్టంగా తెలుస్తుందన్నారు. అందులో భాగంగానే 2014లో జరిగిన ఎన్నికల్లో సుమారు 85 మంది అభ్యర్థులు 5వేల లోపు మాత్రమే విజయం సాధించారని సమాచారం ఉందన్నారు. అలాగే 2019 లోను 46 మంది అభ్యర్థులు 5వేలకు లోబడి తక్కువ విజయం సాధించినట్లు గణాంకాలు చెబుతున్నాయి అన్నారు. ఈ నేపథ్యంలో జై భీమ్ రావు భారత్ పార్టీ 175 నియోజకవర్గాలలో కనీసం లో కనీసం ఐదువేల ఓట్లు తీసుకునేందుకు 100 శాతం ప్రయత్నం చేస్తామని భరోసా ఇచ్చారు. జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థుల విజయం కంటే, ప్రత్యర్థుల ఓటమి లక్ష్యంగా 2024 ఎన్నికల్లో సత్తా చాటుతామని తెలిపారు.

ప్రజాప్రశ్న
గురువారం 8 ఫిబ్రవరి 2024

# ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, బోధన ప్రైవేటుకు ధీటుగా ఉన్నాయి



## ▸▸ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, బోధన, రుచికరమైన పోషకాహార మధ్యాహ్న భోజనం ఏర్పాటు, పలు విద్యా కార్యక్రమాల అమలుతో ప్రైవేటుకు ధీటుగా ఉన్నాయనీ, ప్రజలు వారి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూ డివిజన్ చిల్లకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తిరుపతి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత ప్రధానోపాధ్యాయులు జాన్ పీటర్ ను అడిగి విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం, తాగునీటి వసతి, ఆట స్థలం, మరుగుదొడ్లు నీటి సరఫరా తో ఉన్నాయా అని పలు వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థిని విద్యార్థులకు మంచి బోధన ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ మహిళలలతో మాట్లాడుతూ ప్రేమతో పిల్లలకు భోజనం అందించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని డిజిటల్ క్లాస్ రూమ్ ను, అందులో విద్యాబోధన అంశాలు పరిశీలించారు. బై జూస్ ట్యాబ్ వినియోగంపై విద్యార్థులను అడిగి ఉపయోగకరంగా ఉందా అని అడగగా పిల్లలు సబ్జెక్టుపై పాఠశాల సమయం తర్వాత ఏమైనా అనుమానాలు ఉన్నా కూడా మేము ట్యాబ్ లో ముందుగా లోడ్ అయిన సబ్జెక్ట్ ద్వారా నివృత్తి చేసుకోగలుగు తున్నామని చాలా ఉపయోగంగా ఉందని తెలిపారు. అనంతరం వారు కిచెన్ షెడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పాఠశాలలలో మౌలిక సదుపాయాలు నాడు నేడు ద్వారా ఎంతో బాగా రూపు దిద్దుకున్నాయని, అధునాతన స్మార్ట్ టీవీ ఏర్పాటుతో డిజిటల్ విద్య అందిస్తోందని, జగనన్న గోరుముద్ద ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం చిక్కీలు ఇవ్వడం జరుగుతోందని, పలు విద్యా కార్యక్రమాలను అమ్మఒడి జగనన్న విద్యా దీవెన తదితర పథకాల అమలుతో నాణ్యమైన విద్య పేద ప్రజలకు అందుబాటులో తెచ్చిందని ప్రజలు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్, డిఈఓ శేఖర్, డిఎంహెచ్ఓ శ్రీహరి, డిప్యూటీ డిఈఓ శివ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



## ▸▸ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా

**చిల్లకూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య కేంద్రాల్లో అధునాతన వైద్య సదుపాయాలు, వైద్య సిబ్బంది నియామకంతో ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంచి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వైద్య అధికారులు, ఎఎన్ఎం తదితర సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. బుధవారం ఉదయం గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని చిల్లకూరు మండలం చింతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్సిలోని పేషంట్ల నమోదు రిజిష్టర్ ను పరిశీలించారు. ఈ – ఔషధీ ఫార్మసీ స్టాక్ రిజిష్టర్ ను పరిశీలించి అందులోని స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. అలాగే ల్యాబ్ ను, పురుష, స్త్రీ వార్డులను, శస్త్ర చికిత్స గదిని, వ్యాక్సిన్ నిల్వను, ఓ.పి లను పరిశీలించి అక్కడ చికిత్స కొరకు వచ్చిన పలువురిని అడిగి పిహెచ్సి లో మందులు ఇస్తున్నారా లేదా అని, చికిత్స సక్రమంగా అందిస్తున్నారా అని ఆరాతీయగా పీహెచ్సి లో అన్ని సదుపాయలు బాగున్నాయని, ట్రీట్మెంట్ బాగుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులకు సూచిస్తూ పేషంట్లకు మందులు పిహెచ్సి నుండి తప్పనిసరిగా ఇవ్వాలి అని, పాము కాటుకు సంబందించిన యాంటీ వీనం, యాంటీ రేబిస్ తదితర అత్యవసర వ్యాక్సిన్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ప్రజలకు మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సదుపాయాలపై, గర్భధారణ మధ్య ఎడమ, పోషకాహారం తదితర అంశాలపై కౌన్సెలింగ్ ఏర్పాటుతో అవగాహన కల్పించి ప్రజల్లో విస్తృతంగా తెలిసేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియా తో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే పరమావధి లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖలో పూర్తి స్థాయిలో సిబ్బంది, వైద్య సేవలు అందించడం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రైవేట్ హాస్పిటల్ ల కన్నా మిన్నగా సేవలు ఉన్నాయని ప్రజలు ప్రభుత్వ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోవాలని సూచించారు. చింతవరం పీహెచ్సి లో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, వైద్య పరీక్షలకు ఆధునిక పరికరాలు, మందులు, వ్యాక్సిన్ లు ఏర్పాటు ఉన్నాయనీ, రక్త పరీక్షల పరికరాలు ఎలక్ట్రోలైట్ ఎనలైజర్, సెంట్రీఫ్యూజ్, సెమి ఆటో బయో కెమికల్ అనలైజర్ వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాడు–నేడులో పలు ఆసుపత్రులు మంచిగా రూపు దిద్దుకున్నాయని తెలిపారు. కలెక్టర్ వైద్యాధికారులతో బిపి పరీక్ష చేయించుకున్నారు. ఎంపీటీసీ మాధవి గ్రామంలో సీసి రోడ్లు, హాస్పిటల్ కాంపౌండ్ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీహరి, డిపిఎంఓ శ్రీనివాస రావు, జిల్లా సర్వైవ లెన్స్ అధికారిణి తేజేశ్వరి, పీహెచ్సి వైద్యులు పాల్ జాన్సన్, సుమ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధుడు అనుమానాస్పద మృతి



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు రూరల్,మేకలు మేపేందుకు వెళ్లిన వృద్ధుడు అనుమానస్పద మృతి చెందిన సంఘటన గూడూరు రూరల్ పరిధిలోని కందలి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ వివరాల మేరకు మంగలి గ్రామం అరుంధతి వాడకు చెందిన ఈతముక్కల రమణయ్య (60)అనే వ్యక్తి మంగళవారం మేకలు మేపేందుకు వెళ్లి అపస్మారక స్థితిలో పడి ఉండటం స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. స్థలానికి చేరుకొని రమణయ్య మృతి చెంది ఉన్నాడని నిర్ధారించుకున్న కుటుంబ సభ్యులు మృతి పట్ల పలు అనుమానాలు వాటిల్లుతున్నాయని బుధవారం కుటుంబ సభ్యులు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందించడంతో ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ మనోజ్ కుమార్ వెల్లడించారు.

# పరిసరాలు శుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాం

## ▸▸ గ్రీనరీ పెంపునకు కృషి చేయండి


## ▸▸ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రతి ఒక్కరూ పరిశుభ్రత ను పాటించాలని పరిసరాలు శుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాం అని గ్రీనరీ పెంపునకు కృషి చేయాలి అని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో గ్రీనరీ పెంచి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సిబ్బందిని ఆదేశించారు. వాటర్ ట్యాంక్ను తరచూ శుభ్రపరచాలని సూచించారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. పీఎస్ఆర్ పార్కు వాటర్ ట్యాంక్ను బుధవారం ఆయన పరిశీలించారు.

# జమీన్ కొత్తపాలెం ఉప సర్పంచ్ కి గౌరవ డాక్టరేట్

**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వాకాడు మండల పరిధిలోని జమీన్ కొత్తపాలెం ఉపసర్పంచ్ మారం హరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి కి అమెరికాకు చెందిన మౌంట్ ఎల్బర్ట్ సెంట్రల్ యూనివర్సిటీ ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. మార్చి 13 తేదీన గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డికి పలువురు అభినందనలు తెలియజేశారు.


Doctorate_ Maramreddy KiranReddy _Social Work

Mount Elbe... Yesterday
to me

Dear Maramreddy KiranReddy,

We are delighted to inform you that Mount Elbert Central University has approved your nomination for the Honorary Doctorate in **Social Work**.

We kindly request your confirmation of acceptance at your earliest convenience.

Congratulations! once again on this well-deserved honor.
We look forward to a memorable ceremony and the privilege of awarding you the honorary doctorate award.

Sincerely,

Nomination Committee

Mount Elbert Central University



ప్రజాప్రశ్న గురువారం 8 ఫిబ్రవరి 2024



## సీయం జగన్మోహన్ రెడ్డిని కలసిన డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి

**నాయుడు పేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైఎస్ జగన్మోహ న్ రెడ్డిని బుధవారం నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కా మిరెడ్డి సత్య నారాయణ రెడ్డి కలసి పలు విషయాలను సీయం దృష్టికి తీ సుకెళ్లారు. ఇప్పటికే రెండు సార్లు సీయంను కలసిన డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి బుధవారం మరోసారి కలవడంపై రాజకీయ ఆసక్తి నెలకొంది.

## సీఎంను కలిసిన ఎమ్మెల్సీ దంపతులు



**రాము -గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడవ రోజు సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ దంపతులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి , టి.టి.డి మెడికల్ అడ్వైసర్ డా.శ్వేత కలిశారు. ఆనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి గూడూరు నియోజకవర్గం గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గం భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. గూడూరు నియోజకవర్గం భారీ మెజార్టీతో గెలిపించి తమరుకు గిఫ్టుగాఅందజేస్తామని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తితెలియజేశారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్

- వైసిపికి రాజీనామా చేసిన నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి
- 14న టీడీపీలో చేరిక...ఆహ్వానించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని దేవరపాలెంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. దేవర పాలెం ఉప సర్పంచ్ వేదగిరి నరసింహస్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ గా ఉన్న వేమిరె డ్డి సురేందర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు దేవరపాలెంలో నివాసం వద్ద బుధవారం మీడియా సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కోటంరెడ్డి సోదరులు టిడిపిలో చేరిన తర్వాత తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఇప్పటివరకు కొనసాగానని కానీ అక్కడ అడుగడుగున అవమానాలు ఎదురయ్యాయని కనీసం గుర్తింపు లేదన్నారు. అవమానాలు జరిగే చోట ఉండలేక కోటంరెడ్డి సోదరుల నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయం తీసుకున్నామని అలాగే తనతో పాటు వార్డు మెంబర్లు కూడా ఈనెల 14న టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. దేవరపాలెంలో తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రకటించారు.



# బడ్జెట్ కేటాయింపుపై గళమెత్తిన తిరుపతి ఎంపీ గురుమూరి

**మొదటిపేజీ తరువాయి :** మాత్రం ఎరువుల కేటాయింపు తగ్గకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని, కార్మిక మంత్రిత్వ శాఖ కేటాయింపులు రూ.13,221.73 కోట్ల నుంచి రూ. 12,531.47 కోట్లు. పథకం వారీగా, ఈ మార్పు ఆత్మనిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజన పథకానికి కేటాయింపులో ఉత్తమంగా ప్రతిబింబిస్తుందన్నారు. దీని కేటాయింపు రూ. 2272 కోట్ల నుంచి రూ. 150 కోట్లు. నిరుద్యోగం నేటి యువత ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ అని, ఉపాధి కల్పనలో గణనీయమైన పెట్టుబడి అవసరమని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం మాదిరిగానే రాబోయే సంవత్సరానికి బిల్డింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌కు రూ.538 కోట్ల బడ్జెట్ కేటాయింపులు సరిపోవడం లేదనిపిస్తోందన్నారు. మహిళల భద్రత కోసం నిధులను 321 కోట్ల నుంచి రూ.955 కోట్లకు పెంచడం ప్రశంసనీయం. తిరుపతిలో మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్‌గా ప్రకటిస్తే విద్యా, పరిశోధన మరియు రోగుల సేవలలో తన పరిధిని విస్తరించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2024-25లో రూ.80,671 కోట్లతో అన్ని పథకాలలో రెండవ అత్యధిక బడ్జెట్‌ను కలిగి ఉందన్నారు. పిఎం ఆవాస్ యోజనకు ఈ కొత్త కేటాయింపుల ప్రోత్సాహం మహిళలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రుజువు చేస్తుందన్నారు. ఎందుకంటే ఈ చొరవ వలన మహిళల ఇళ్ల యాజమాన్యాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో దివంగత వైఎస్సార్ హయాంలో సుమారు రూ. 4000 కోట్లు మహిళలకు ప్రాధాన్యతనిస్తూ మంజూరు చేశారని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద పని హామీ కార్యక్రమంగా మిగిలిపోయిందన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంజిఎన్ఆర్ఇజిఎ పనిదినాలను పెంచాలని నిరంతరం కోరుతూ, వ్యక్తులకు 100 నుంచి 150 రోజులకు, మొత్తంగా 16 కోట్ల పనిదినాలను పెంచాలనిఉ ప్రతిపాదించారని, గ్రామీణ వలసలకు దారితీసే ప్రస్తుత కరువు పరిస్థితుల దృష్ట్యా, ఎన్ఆర్ఇజిఎఎస్ పనిగంటలను పెంచడం, పథకం కింద కొత్త కార్యక్రమాలను ప్రవేశపెట్టడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వాలని రాష్ట్రం కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందన్నారు. 2014లో విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కేటగిరీ హెూదా ఇస్తామని అప్పటి ప్రధాని వాగ్దానం చేశారు. ఆ హామీ నేటికీ నెరవేరలేదన్నారు. ప్రత్యేక హెూదా డిమాండ్ మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు. రాజధాని నగరం హైదరాబాద్, కీలకమైన మౌలిక సదుపాయాలను కోల్పోవడానికి దారితీసిన అశాస్త్రీయ విభజన ప్రక్రియ, రాష్ట్రానికి తీవ్రమైన ఆర్థిక, అభివృద్ధి మరియు సంస్థాగత సవాళ్లకు దారితీసింది. ఇంకా, అధిక రుణాలు, బాధ్యతలను వారసత్వంగా పొందడంతోపాటు, అవిభక్త రాష్ట్ర జనాభాలో 58% ఉన్నప్పటికీ ఆదాయాలలో కేవలం 45% మాత్రమే పొందడం, ఆర్థిక సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం కారణంగా, అభివృద్ధి కార్యకలాపాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు అత్యవసరంగా ఎక్కువ ఆర్థిక సహకారం అవసరమని, రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అందువల్ల, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కేటగిరీ హెూదాను సత్వరమే మంజూరు చేయడానికి, ఆర్థికంగా లేదా మరేదైనా, అశాస్త్రీయ విభజన కారణంగా సంభవించే అన్యాయమైన నష్టాలను పరిష్కరించడానికి అవసరమైన సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం కాలపరిమితితో కూడిన ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చారు, ఇది జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్ట్, అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చాలా ముఖ్యమైంది. టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదించిన ప్రకారం 2017-18 ధర స్థాయి ప్రకారం ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ.55,548.87 కోట్లు కానీ ఈ సవరించిన వ్యయ అంచనాను ఇంకా కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదు. ఇంకా, పేస్-1 పూర్తికి నిధులను రూ.12,911.15 కోట్లకు పరిమితం చేసింది, అయితే ఈ మొత్తం 36 అదనపు గ్రామాలు, 48 హ్యాబిటేషన్స్ లో పునరావాసం అందించడానికి సరిపోదు. అందువల్ల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాజెక్ట్ యొక్క మొదటి దశ కోసం రూ.17,144.06 కోట్ల రివైజ్డ్ కాస్ట్ ఎస్టిమేట్ ప్రతిపాదనను సమర్పించింది. ఇందులో అటువంటి పునరావాస ఖర్చు కూడా ఉందన్నారు. టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదించిన రివైజ్డ్ కాస్ట్ ఎస్టిమేట్, ఫేజ్-1 కోసం రివైజ్డ్ కాస్ట్ ఎస్టిమేట్‌ను ఆమోదించాలని, పునరావాసం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.4222.91 కోట్ల అదనపు వ్యయానికి పరిహారం అందించాలని కోరారు. తిరుపతిలోని ఎన్.టి.సి కాటన్ మిల్లు దేశవ్యాప్తంగా నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న 23 టెక్స్‌టైల్ మిల్లులలో ఒకటి. కోవిడ్ మహమ్మారి కారణంగా అన్ని ఎన్.టి.సి మిల్లులలో ఉత్పత్తి కార్యకలాపాలు మార్చి 2020 నుంచి నిలిపివేశారు. ఈ మిల్లు తగినంత వనరులతో మరింత ఉత్పత్తి సాధ్యతను కలిగి ఉంది. బిపిఎల్ కుటుంబాలకు ఉపశమనం కోసం తిరుపతిలోని ఎన్‌టిసి మిల్లు పూర్తిగా పని చేయడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి' అని తిరుపతి ఎంపీ గురుమూర్తి తన బడ్జెట్ ప్రసంగాన్ని ముగించారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలించిన సూళ్లూరుపేట ఆర్డీవో మునిచంద్ర

**ఓజిలి ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం కేంద్రంలోని 3పోలింగ్ కేంద్రాలను బుధవారం సూళ్లూరుపేట ఆర్డీవో మునిచంద్ర పరిశీలించారు. జనవరి 1,2023 నాటికి 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.ఓటర్లకు అవసరమైన సదుపాయాలు ఉన్నయో లేదో అడిగి తెలుసుకున్నారు. వికలాంగ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడానికి వీలుగా అవసరమైన ర్యాంపు లేకపోతే ర్యాంపులు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ కు సూచించారు. అనంతరం వదిలి సచివాలయాన్ని తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం విద్యార్థుల కు హాజరు, మధ్యాహ్న భోజనం, తాగునీటి వసతి, ఆట స్థలం, మరుగుదొడ్లు నీటి సరఫరా తో ఉన్నాయా అని పలు వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థిని విద్యార్థులకు మంచి బోధన ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ మహిళలలతో మాట్లాడుతూ ప్రేమతో పిల్లలకు భోజనం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఆర్డీవో మునిచంద్ర



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పాఠశాలలలో మౌలిక సదుపాయాలు నాడు నేడు ద్వారా ఎంతో బాగా రూపు దిద్దుకున్నాయని, అధునాతన స్మార్ట్ టీవీ ఏర్పాటుతో డిజిటల్ విద్య అందిస్తోందని, జగనన్న గోరుముద్ద ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం చిక్కీలు ఇవ్వడం జరుగుతోందని, పలు విద్యా కార్యక్రమాలను అమ్మఒడి జగనన్న విద్యా దీవెన తదితర పథకాల అమలుతో నాణ్యమైన విద్య పేద ప్రజలకు అందుబాటులో తెచ్చిందని ప్రజలు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓజిలి తహసీల్దార్ జి.నాంచారయ్య , ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వీఆర్వో దిలీప్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ప్రజాప్రశ్న
గురువారం 8 ఫిబ్రవరి 2024

# చంద్రబాబు తోనే సంక్షేమం , అభివృద్ధి సాధ్యం



**మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి**

**రాము-గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, గూడూరు నియోజకవర్గ అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ద్వారానే రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి అన్నారు.ఒక్క పక్క అభివృద్ధి మరో పక్క సంక్షేమం చేయగల సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందన్నారు. బుధవారం బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా .గూడూరు పట్టణం 3వ వార్డు సాదుపేట సెంటర్ నందు స్థానిక నాయకులు పచ్చవ



నరసింహ నాయుడు, తక్కిళ్ల పాటి చంద్ర మౌళి,యాల్ల రమేష్ నాయుడు,మైనంపాటి మోహన్,పచ్చవ శ్రీధర్, యాల్ల రత్నం ల ఆధ్వర్యంలో బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి పాల్గొన్నారు. ఆమెకు టిడిపి మహిళలు,టీడీపీ కార్యకర్తలు ,కాలనీ కర్పూర హారతులతో , పూల వర్షంకురిపిస్తూగజమాల తో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రజలకు టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరించి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే టిడిపి అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే పథకాల గురించి వివరించి బాబు షూటి భవిష్యత్ గ్యారెంటీ బాండ్లను అందజేశారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వైసీపీ పాలనలో రాష్ట్ర సర్వనాశనమైందని, పేద ప్రజలపై జగన్ అదనపు భారాలు మోపారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి అన్ని రంగాలలో మనం వెనక బడి ఉన్నామని, ప్రభుత్వం చేసిన అన్యాయలను తెలుపుతూ, రాష్టం మరల తిరిగి అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు గఅధికారంలోకి రావాలని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలనను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,కొండూరు వెంకటేశ్వర్లు రాజు,%వీణ% అబ్దుల్ రహీమ్,జనార్ధన్ రెడ్డి, అలీ హుస్సేన్,ఔరంగ్ బాషా,మహిళలు గుండాల భారతి, కోడిపర్తి కల్పన,నెలటూరు సుప్రజ,సుధ,లక్ష్మీ,రేవతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముందుచూపు దూర దృష్టి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేయాలంటే గూడూరు నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే విజన్ ఉన్న నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సతీమణి పాశిం సంధ్యారాణి అన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం దోపిడీ తప్ప ఏమీ జరగటం లేదు అని పిల్లల భవిష్యత్, భావితరాల భవిష్యత్తు నిలు వునా నాశనం చేస్తున్నారు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. యువత రాష్ట్రం నుంచి వలసలు పోతున్నారంటూ ఆమె స్పష్టం చేశారు.దోపిడీ విధానం తప్ప రాష్ట్రంలో ఏం జరుగుతుంతో అందరికీ అర్థమవుతోందని, ఇకనైనా బంగారు భవిష్యత్ అందించే వారినే గుర్తించాలని ప్రజలను కోరారు.



# టీడీపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్య ఉండదు



**షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.**

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండదని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ హామీ ఇచ్చారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 52 వ డివిజన్లలోని ముస్లిం వీధి లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అజీజ్ మాట్లాడుతూ మీ బిడ్డలు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిన అవసరం లేదని ఆంధ్ర రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్ గా మార్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. చంద్రబాబు పాలన వస్తేనే ప్రజల జీవితాలు మారుతాయని, వైసిపి కి మరో అవకాశం ఇస్తే ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవితవ్యం శూన్యం గా మారుతుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ కల్లబొల్లి మాటలతో ప్రజల ముందుకు వస్తున్నారని ప్రజలు అప్రమత్తతో ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కరిముల్లా, ఇక్బాల్, యశ్రబ్, రియాజ్, వెంకయ్య యాదవ్, పాషా మొహిద్దిన్, చోటు,



సుధీర్, షాహీనా పాల్గొన్నారు.